పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 266 | వరంగల్ | గురువారం, 23 జూలై 2026 | పేజీలు : 02


## ఆలయానికి దంపతుల బాసట



**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీన రసింహస్వామి ఆలయానికి పాలకుర్తి కి చెందిన భక్తుడు విశ్వాస్ కిరాణం షాపు యజమాని మాదం శెట్టి వెంకన్న రమాదేవి దంపతులు చేయూతనం దించారు. రూ. 8000/ విలువైన మోటర్ ను ఆల యానికి అందజేసినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మత్తగజం నాగరాజు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సరోజన, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులపై పోలీసుల దాడి అమానుషం

### దాడిని నిరసిస్తూ పార్లమెంట్ వద్ద నిరసన తెలిపిన ఎంపీ కావ్య

**పాలకుర్తి వాణి, వరంగల్ :** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలో విపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తులు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును విమర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ఘటనలను సహించబోము అన్నారు. పేపర్ లీక్‌లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కాకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది" అని పేర్కొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే..

### ప్రతి విద్యార్థి విద్యావంతుడిగా బయటకు వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి :** విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని, అయితే వాటికి నిజమైన సార్థకత ఉపాధ్యాయుల బోధనా విధానంపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆధునిక బోధన-అభ్యాసన పద్ధతుల పై లింగాల ఘనపూర్ మండలం నెల్లూట్ల హై స్కూల్ లో నిర్వహిస్తున్న సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి బుధవారం, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. తరగతి గదిలోకి వచ్చే ప్రతి విద్యార్థి విద్యావంతుడిగా, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని కలెక్టర్ అన్నారు.





WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి | 2 | మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 23 జూలై 2026e
epaper.palakurthivani.com





# ఆరాధన వల్ల ఆశించిన ఫలితాలు వస్తాయి

## చిన్న జీయర్ స్వామి చే వైభవంగా లక్ష్మీ నారాయణ ఆరాధన

**పాలకుర్తి వాణి, జనగామ :** కష్టాల నివారకుడైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆరాధనతో ఆనందం లభిస్తుందనీ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. తిరుమల నల్లాన్ చక్ర వర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయ తృతీయ పుష్కర వేడుకలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం జరిగిన లక్ష్మీనారాయణ స్వామి ఆరాధనలో 150 మందికి పైగా దంపతులు పాల్గొని తరించారు. స్వామి వారు స్వయంగా ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులతో చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆరాధన వల్ల ప్రత్యేకించి ఋణ విముక్తి కలిగి, తాము చేసే ఉద్యోగ వ్యాపారాల లో ఆశించిన ఫలితాలు లభిస్తాయని అన్నారు. లక్ష్మీనారాయణ స్వామి ప్రతిమలు స్వయంగా భక్తులకు అందించి పూజ కార్యక్రమం నిర్వహించి మంగళా శాసనాలతో దంపతులందరినీ ఆశీర్వదించారు. అలాగే సుదర్శన హవనములో పాల్గొని జీయర్ స్వామి వారి చే తీర్థాన్ని ప్రసాదము లను స్వీకరించి వెంకటేశ్వర స్వామి వారి విశేష దర్శనాన్ని చేసుకున్నారు. ఆహ్వానిత వేద పండితులు పలువురు నిత్యారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలువురు బ్రాహ్మణోత్తము లను ఆహ్వానించి చిన్నజీయర్ స్వామి వారి శ్రీ హస్తముల మీదుగా వారందరికీ సన్మాన కార్యక్రమాన్ని సిద్ధాంతి ఏర్పాటు చేయడం అందరూ అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమలలో విశేషముగా వెంకటేశ్వర స్వామి వారి 24 రూపముగా విశేష అలంకారములు అత్యంత వైభవముగా ద్వాదశ వాహనముల మీదుగా వైభవముగా జరిగింది. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. తి.న.చ. గోవిందా చార్యులు వందన సమర్పణ చేశారు.



## పాఠశాలకు వాటర్ డి స్పెన్సర్ అందించిన లయన్స్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు వాటర్ డి స్పెన్సర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్,చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, జోన్ చైర్మన్ పన్నీరు సారంగపాణి సెక్రటరీ దేవసాని కృపాకర్ ట్రెజరర్ చిదురాల మహేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు. పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయ బృందం లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నంగునూరి రవీందర్, వీరమనేని సోమేశ్వరరావు, బజ్జూరి వేణుగోపాలరావు, అబ్బాస్ అలీ, మాచర్ల పుల్లయ్య, గజ్జి సంతోష్, పబ్బ సంతోష్, శ్రీ మామిండ్ల శోభన్,బీసు యాదగిరి పాల్గొన్నారు.

## దాశరథి కృష్ణమాచార్యులకు నివాళులు



**పాలకుర్తి వాణి, మహబూబాద్ :** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు దాశరథి స్వగ్రామంలో ఆయన జయంతి సందర్భంగా జనగామ జిల్లా బమ్మెర గ్రామానికి చెందిన కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ సందర్శించి నైజాము బూజు దులిపి అగ్నిధార కురిపించిన తెలంగాణ అభ్యుదయ కవి దాశరథి కృష్ణమాచార్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భుజేందర్ మాట్లాడుతూ అసమానతలు అన్యాయాల మీద అగ్ని దారాలు కురిపించిన కవితా సారధి దాశరధి అని, నిజాం నియంతృత్వం పై అక్షర తూటాలను పేల్చిన చైతన్య వారధి దాశరధి అని, అన్నార్తులు అనాధలు ఉండని సమ సమాజాన్ని కాంక్షించిన సామ్యవాది రుద్రవీణ తో తెలంగాణను తట్టి లేపిన ప్రగతిశీలి దాశరథి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో రాళ్లతో పొంచి ఉన్న ప్రమాదం!

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** సోమేశ్వరాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తుంటారు. చాలామంది కాలినడకన ఘాట్ రోడ్డు, మెట్ల మార్గంలో దర్శనానికి వెళుతుంటారు. క్షీరాద్రి కింద నుంచి పైకి గర్భగుడి వరకు వెళ్లేందుకు ఘాటు రోడ్డు ఉండగ.. మార్గం మధ్యలో అక్కడక్కడ రాళ్ల కుప్పలు పేరుకుపోయాయి. రాకపోకుల సమయంలో ఆయా చిన్న చిన్న రాళ్లు ఇబ్బందికరంగా మారుతున్నాయని భక్తులు, వాహనదారులు వాపోతున్నారు. వెంటనే రాళ్ళను తొలగించేలా దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అటు భక్తులు కూడా రాళ్లపై రాళ్ళను పేర్చి మొక్కులు చెల్లిస్తుంటారు.



## ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ముందంజ



**పాలకుర్తి వాణి, తొర్రూరు:** ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిరుస్తుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆయన 'పాలకుర్తి వాణి' ప్రతినిధితో మాట్లాడుతూ.. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులపై దాడికి పాల్పడిన పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. యువత నిరసనలపై చర్చకు ప్రభుత్వం నిరాకరించడం వల్లే ప్రధాని మోడీ నివాసం ముందు ధర్నాకు దిగామని తెలిపారు. పార్లమెంట్ లోని ఉభయ సభల్లో ఈ సమస్యను బలంగా లేవనెత్తుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అనుమాండ్ల తిరుపతి రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుంది అని అన్నారు. . యువత భవిష్యత్తును లీకుల మయంగా మార్చిన కేంద్ర విద్యా శాఖ వైఫల్యం ఇది కోట్లాదిమంది విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేసిన ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుదారులందరికీ ఈకేవైసీ తప్పనిసరి

### రేషన్ సరఫరాలో లబ్ధిదారులకు మెరుగైన సేవలు



**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం (NFSA) మరియు రాష్ట్ర ఆహార భద్రతా కార్డుల (FSC) కింద నమోదైన లబ్ధిదారులందరికీ ఈకేవైసీ (eKYC) సరిచూడటం తప్పనిసరి చేసినట్టు జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రేషన్ కార్డులో పేరు నమోదైన ప్రతి ఒక్కరూ తమ బయోమెట్రిక్ ప్రామాణీకరణను (ఆధార్ ఇకేవైసీ) పూర్తి చేయాలి. ప్రజలు కింది మార్గదర్శకాలను గమనించవలసిందిగా సూచించడమైనది. నిర్దేశిత గడువు అనగా 31.07.2026 లోపు లబ్ధిదారులు ఈకేవైసీ పూర్తి చేయకపోతే, వారి యూనిట్ తొలగించబడుతుంది. మరియు ఆ వ్యక్తికి పంపిణీ చేసిన రాయితీ సరకుల సరఫరా నిలిపివేయబడుతుంది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో డీసీసీ బ్యాంక్ దేవరుప్పుల బ్రాంచి మేనేజర్ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, బ్యాంక్ మేనేజర్ గణేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే పథకాలను డీసీసీ బ్యాంక్ దేవరుప్పుల బ్రాంచి ద్వారా సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకుల ద్వారా తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అర్థికాఅభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, డీసీసీ బ్యాంక్ లో రాణి రుద్రమదేవి డిపాజిట్ స్కీం పైన ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ శాతం అందిస్తున్నదని, అలాగే బ్యాంకులు అందిచే అన్నీ రకాల సేవలను ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రవి, పిఎసిఎస్ సెక్రటరీ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341